MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 154 | బుధవారం 30 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## పేదలకు జరుగుతున్న నిజమైన ‘పట్టా’భిషేకం



**విజయవాడలో 26,401 మందికి పట్టాల పంపిణీ**

**వైసీపీ రాక్షసుల మాదిరి ‘పట్టిసీమ’కు అడ్డంపడింది**

**పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం**

**మహిళల కోసం ఏసీ బస్సులు కొంటున్నాం**

**సీఎం చంద్రబాబు వెల్లడి**

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 30):**

వైసీపీ నాయకులు రాక్షసుల మాదిరి ‘పట్టిసీమ’ ప్రాజెక్టుకు అడ్డుపడినా లెక్క చేయకుండా పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విజయవాడలోని సింగ్ నగర్‌లో మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో బుధవారం నిర్వహించిన ‘పేదలకు పట్టాభిషేకం’ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. లబ్ధిదారు మహిళలకు వేదికపై పట్టాలు అందించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడుతో అభివద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోంది. విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు, ఇప్పుడు విజయవాడలో 26 వేల మంది కుటుంబాలకు పట్టాలు ఇచ్చాం. మొత్తం కలిపి 60 వేల మంది పేదలకు పట్టాలు ఇవ్వటం నా అదష్టంగా భావిస్తున్నాను. రూ.52 వేల కోట్ల విలువైన భూముల్ని పేదలకు ఇవ్వటం సంతోషంగా ఉంది. పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం ఇది. విజయవాడలో ఇస్తున్న భూముల విలువ రూ.28,112 కోట్లుగా ఉంది. ప్రతి ఒక్కరికీ సగటున 130 చదరపు గజాల స్థలం వచ్చింది. ఒక్కో స్థలం విలువ రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ ఉంటుంది. ఇదే పేదల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం. పేదలకు కూడూ, గూడు, గుడ్డ అన్నది ఎన్టీఆర్ నినాదం అందులో భాగంగా 12,007 మందికి హక్కులు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాం. 707 ఎకరాల్లోని 34 లక్షల చదరపు గజాల స్థలానికి పేదలకు హక్కులు కల్పించాం. ఇది మీ వారసత్వ హక్కు. 2019--24లో గత పాలకులు ప్రతీ ఇంట్లోనూ ఆస్తుల వివాదాలు సష్టించారు. పాస్ పుస్తకాలపై వారి బొమ్మలేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ఇబ్బందులు సష్టించారు. కూటమి ప్రభుత్వం ఇప్పుడు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులు ఉంటే పేదలకు మరింత సంక్షేమం జరిగేది. వైసీపీ రాక్షసుల మాదిరి పట్టిసీమ ప్రాజెక్టుకు అడ్డంపడింది. కానీ పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికే 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం. ఎల్ నినో - మిగతా 2లో

## గాలివాన బీభత్సం.. నేలకొరిగిన అరటి తోటలు!

**రెండో, మూడో కోత దశలో పంటకు తీవ్ర నష్టం**





**నార్పల అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** మండలం గడ్డంనాగేపల్లి గ్రామంలో బుధవారం వీచిన బలమైన గాలులకు అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. స్వల్ప వర్షం కురిసిన అనంతరం ఒక్కసారిగా గాలులు బలంగా వీయడంతో అరటి చెట్లు పెద్ద సంఖ్యలో నేలకొరిగాయి. దీంతో రెండో, మూడో కోత దశలో ఉన్న పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. నెలల తరబడి పంట కోసం పెట్టిన పెట్టుబడులు, శ్రమ గాలివాన కారణంగా దెబ్బతినడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే తోటలను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. పంట నష్టపోయిన రైతుల్లో ఆర్. నవీన్, కే. వెంకటేష్, ఎం. వెంకటనాయుడు, జీ. వెంకటయ్య తదితర రైతులు ఉన్నారు

## కల్యాణ వేంకటేశ్వర స్వామివారికి గజ, సింహ వాహనాల విరాళం

**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 30**





శ్రీనివాస మంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి బంగారు పూత పూసిన గజ వాహనం, సింహ వాహనాలను దాతలు విరాళంగా సమర్పించారు. బుధవారం ఉదయం ఆలయ వాహన మండపం వద్ద ఈ వాహనాలను దాతలు ఆలయ అధికారులకు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన శ్రీమతి పి.వి. లక్ష్మీ రెడ్డి సింహ వాహనాన్ని, శ్రీమతి పి.వి. దివ్య ప్రియాంక గజ వాహనాన్ని ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీ వరలక్ష్మీకి అందజేశారు. సుమారు రూ.40 లక్షల విలువైన బంగారు పూత పూసిన ఈ రెండు వాహనాలను దాతలు సమర్పించారు. ఈ రెండు వాహనాలను స్వామి వారి బ్రహ్మోత్సవాలలో ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా వాహన మండపంలో గజ వాహనం, సింహ వాహనాలకు ఆలయ అర్చకులు పసుపు, కుంకుమ, పుష్పమాలలు సమర్పించి ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో వైభవంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. స్వామివారి సేవకు వాహనాలను సమర్పించడం పట్ల దాతలు భక్తి, ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరందాతలకు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి దర్శనం కల్పించి, స్వామివారి ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను ఆలయ అధికారులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ దీక్షితులు, నారాయణ చార్యులు, ఇతర అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో తాగునీటి సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండొద్దు

**ఆర్టీజీఎస్ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**




**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 30)**

ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివద్ధి శిక్షణ నిరంతర ప్రక్రియగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్యాంప్ కార్యాలయంలో బుధవారం వివిధ శాఖలు అందించే సేవలపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్య శిక్షణ, అన్నక్యాంటీన్లు, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, సంక్షేమ హాస్టళ్లల్లో వసతులు వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు కెపాసిటీ బిల్డింగ్, నైపుణ్య శిక్షణలో దక్షిణాది రాష్ట్రాల్లో ఏపీ అగ్ర స్థానంలో ఉందని సీఎం చెప్పారు. ఐగాట్ కర్మ యోగి ద్వారా వివిధ కోర్సుల్లో శిక్షణ ఇప్పించామని... రియల్ టైమ్‌లో పని చేసేలా ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారన్నారు. వివిధ వర్చువల్ కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఐఏఎస్ అధికారులు ఎప్పటికప్పుడు ఓరియేంటేషన్ తీసుకుంటూ స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటారో... అదే తరహాలో ప్రభుత్వ ఉద్యోగులకు నైపుణ్యాభివద్ధి ఉండాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం ఐఐటీ, ఐఐఎంలతో శిక్షణ ఇప్పించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక తాగునీటి సమస్యను నివారించే విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించొద్దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సమీక్ష సందర్భంగా పట్టణాల్లో తాగునీటి సరఫరా ఎలా ఉందని అధికారులను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో వర్షాలు పడడంతో పట్టణాల్లో తాగునీటి సమస్య చాలా వరకు తగ్గిందని అధికారులు సీఎం దష్టికి తీసుకొచ్చారు. రాయలసీమలో రెండు మున్సిపాల్టీల్లో కొద్దిపాటి తాగునీటి సమస్య ఉందని.. దాన్ని అధిగమించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇక విశాఖ నగరంలో కూడా గ్రౌండ్ వాటర్ రీఛార్జ్ అయిందని.. తాగునీటి సమస్యను అధిగమిస్తున్నామని అధికారులు వివరించారు. పట్టణాల్లో కానీ.. పల్లెల్లో కానీ తాగునీటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు పడ్డాయని నిర్లక్ష్యంతో ఉండొద్దని సూచించారు. ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాల్లో ప్రజల భాగస్వాములను చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ సమావేశంలో సీఎస్ సాయి ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

### ఉరవకొండ పట్టణంలో RDT బాలుర క్రికెట్ సెలక్షన్స్ అక్టోబర్ 1 న ప్రారంభం

# ఆసక్తి గల చిన్నారులు యువ క్రికెటర్లు పాల్గొనండి

**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 30** అనంతపురంజిల్లాలోని ఉరవకొండ పట్టణంలోని హై స్కూల్ మైదానం నందు బాలుర యువ క్రికెట్ సెలక్షన్స్ అక్టోబర్ 1 తారీఖున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది బాలుర క్రికెట్అండర్ 15 అండర్ 18 రెండు గ్రూపులుగా సెలక్షన్లు జరుగును రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ =ఋ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని ప్రతిభ ఉన్న గ్రామీణ మహిళా క్రికెటర్లను గుర్తించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ పేరుతో జిల్లా వ్యాప్తంగా చిన్నారులు బాలుర క్రికెట్ సెలక్షన్లు నిర్వహించడం జరుగుతున్నది ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పర్యవేక్షణలో జరుగుతుంది ఇందులో సెలక్షన్ కమిటీ సభ్యులు నరేంద్ర విజయరాజు ప్రశాంత్ హరినాథ్ రెడ్డి యుగంధర్ ప్రవీణ్ కోఆర్డినేటర్ గ్రాస్ రూట్ లెవెల్ ఆర్డిటి ప్రతినిధి తదితరులు పాల్గొని పర్యవేక్షించి ఎంపిక చేస్తారు ఉరవకొండ నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లో పట్టణము మండలము ఇతర చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నారులు బాలుర క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నటువంటి వాళ్లు స్కూళ్లు కాలేజీలు ఇతర సంస్థల్లో ఆడుతున్న యువ బాలుర క్రికెటర్లందరూ ఈ ఎంపికలో పాల్గొనవచ్చును 15 సంవత్సరాల లోపు ఉన్న యువ క్రికెటర్లు 18 సంవత్సరాలు లోపు ఉన్న యువ క్రికెటర్లు ఈ ఎంపికలో పాల్గొనవచ్చును ఎంపికలో పాల్గొనాలని ఆసక్తి గలవారువైట్ డ్రెస్సు షూస్ యూనిఫామ్ తో తప్పకుండా రావాలి సొంత క్రికెట్ కిట్టు తో హాజరు కావలసి ఉంటుంది అని సాయి కృష్ణ తెలిపారు

ఆసక్తి గల వారు సెలక్షన్లు జరిగే ప్రాంతంలోనేరుగా మైదానంకు వచ్చి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చునుసాయి కృష్ణ

డైరెక్టర్=ఋ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ తెలిపారు ఉరవకొండ ప్రాంతంలోని అన్ని అన్ని వర్గాల యువత ఉపయోగించుకోవాలని డైరెక్టర్ సాయికృష్ణ విజ్ఞప్తి చేశారు




# హెచ్ఐవి/ఎయిడ్స్‌పై విద్యార్థుల కు అవగాహన.

**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ సెప్టెంబర్ 30** రాయదుర్గం మండలం ఉడేగోళం గవర్నమెంట్ హై స్కూల్ ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు, అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూచనల మేరకు మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ మరియు హెడ్ మాస్టర్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు హెచ్ఐవి ఎలా సంక్రమిస్తుంది, ఎలా సంక్రమించదు, హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ఐవి సోకిన వారికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న ఉచిత వైద్య సేవలు, ఏఆర్టీ మందుల కేంద్రాలు, చికిత్సలో గోప్యత వంటి అంశాలను వివరించారు.




అలాగే హెచ్ఐవి పట్ల సమాజంలో ఉన్న అపోహలు, వివక్షతను నివారించాల్సిన అవసరం, డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, సుఖవ్యాధులు, టీబీ మరియు హెచ్ఐవి చికిత్సకు సంబంధించిన విషయాలను విద్యార్థులకు వివరించారు. అవసరమైన సమాచారం, సలహాలు మరియు సేవల కోసం టోల్‌ఫ్రీ నంబర్ 1097ను వినియోగించుకోవాలని తెలిపారు. హెచ్ఐవి/ఎయిడ్స్ (నివారణ మరియు నియంత్రణ) చట్టం--2017లోని ముఖ్యమైన అంశాలపై కూడా అవగాహన కల్పించారు.

హెచ్ఐవి పట్ల భయం, అపోహలకు తావివ్వకుండా తమ సందేహాలను ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది మరియు విశ్వసనీయ వ్యక్తులతో ధైర్యంగా చర్చించుకోవాలని విద్యార్థులకు సూచించారు. హెచ్ఐవి ఉన్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి గౌరవం మరియు సహకారం అందించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో, మాస్ ఎడ్యుకేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠ, ఏ. ఎన్ ఎమ్ నాగమణి,ఔట్రీచ్ వర్కర్లు,కె సుధా ,ఎచ్. ఇందిరమ్మ,జి పరమేశ్వర , పీర్ ఎడ్యుకేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30:** అనపర్తి పరిసర ప్రాంతంలో మొదటి అయ్యప్ప ఆలయంగా ప్రసిద్ధి గాంచిన కెనాల్ రోడ్డు లో గల అనపర్తి "అయ్యప్ప స్వామి" ఆలయంలో ప్రతి బుధవారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సబ్బెళ్ళ సముద్రారెడ్డి విజయలక్ష్మి దంపతులు, కుమారుడు సత్యనారాయణ రెడ్డి మాధవి దంపతులు, కుమార్తె విహారికా రెడ్డి(సాయినాథ స్టీల్స్) కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తి వీర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి హార్టికల్చర్ హబ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:30** ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అక్టోబర్ 2న మదనపల్లిలో నిర్వహించనున్న హార్టికల్చర్ హబ్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. ములకలచెరువులోని కేజీయన్ ఫంక్షన్ హాల్‌లో తంబళ్లపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు,కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తంబళ్లపల్లి నియోజకవర్గంలో పార్టీ కోసం నాయకులు,కార్యకర్తలు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని,పార్టీ బలోపేతానికి వారి కృషి అభినందనీయమని అన్నారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే పార్టీ కార్యక్రమాలను మరింత విజయవంతంగా నిర్వహించవచ్చన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని,ప్రతి కార్యకర్తను గౌరవిస్తూ,అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు తంబళ్లపల్లి నియోజకవర్గం నుంచి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించి కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సమావేశంలో రోడ్లు--భవనాల శాఖ మంత్రి,అన్నమయ్య జిల్లా ఇంచార్జి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి,జోన్--4 ఇంచార్జి శ్రీ దామచర్ల సత్య,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దారులతో సఖ్యతగా మెలగండి ఎంపీడీవో భాస్కర్

**సింగనమల అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** పెన్షన్ దారులతో వెల్ఫేర్ అసిస్టెంట్లు సఖ్యతగా మెలగాలని ఎంపీడీవో భాస్కర్ వెల్ఫేర్ అసిస్టెంట్ అసిస్టెంట్లకు సూచించారు. మండలం నందు గత మూడు నెలలుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయన్నారు. డిఆర్డిఏ అధికారులు నిన్న జరిగిన వీసీ లో తెలిపారు . దయచేసి పెన్షన్ పంపిణీ చేసేటప్పుడు వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడి పెన్షన్ ఇవ్వవలసినదిగా ఎంపీడీవో ఆదేశించారు. ఒకసారి ఐవిఆర్ఎస్ కాల్స్ రిపీట్ అయితే వారికి షోకాజు నోటీసు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## గ్రామాల సమగ్ర అభివృద్ధి ధ్యేయం



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** మండల పరిధిలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతంగా సాగుతున్నాయని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి అన్నారు. 'పల్లె పండుగ 3.0'లో భాగంగా వీబీజీరాంజీ నిధులతో హంపాపురం, పాలభావి, చాపట్ల మరియు గొల్లపల్లి గ్రామాలలో నిర్మించనున్న కొత్త సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా మరూరు గ్రామంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు మరియు చెత్త సేకరణ సమర్థవంతంగా నిర్వహించేందుకు 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో డిప్యూటీ ఎంపీడీవోలు బి. అశోక్ బాబు, కె. అచ్యుతానంద బాబు పాల్గొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించడంలో లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కన్వీనర్ పంపు కొండప్ప, దగ్గుపాటి శీనా, సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్, గంగలకుంట రమణ, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, కిష్ట, ప్రతాప్, సోమర నారాయణస్వామి, సిసి రాము, కుమార్, పంచాయతీ అభివృద్ధి అధికారులు జి. సూరిబాబు, ఎన్. విజయ్ కుమార్, ఎస్. శైలజ, వీఆర్ఓ శిరీష, మండల నాయకులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదలకు జరుగుతున్న నిజమైన 'పట్టా'భిషేకం

-మొదటిపేజీ తరువాయి

కారణంగా కష్ణా నదిలో శ్రీశైలం, ప్రకాశం బ్యారేజీకి నీరే రాలేదు. పట్టిసీమ నుంచి నీరు తెచ్చి డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. విజయవాడకు కూడా నీటి సమస్య లేకుండా చేయగలిగాం. అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపేలా మేం చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మంత్రులు నాదేండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యేలు బోండా ఉమామహేశ్వర్, గద్దె రామ్మోహన్, ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రజాప్రతినిధులు, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## రాప్తాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ప్రతిభ: జిల్లా హ్యాండ్‌బాల్ జట్లకు ఎంపిక



**రాప్తాడు, అంకుశం సెప్టెంబర్ 30ల** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ జట్లకు ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. అనంతపురం ఆర్ట్స్ కాలేజీ క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ ఎంపిక పోటీలలో రాప్తాడు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఏ. చాణక్య (10వ తరగతి), ఎస్. ఆంజనేయ (10వ తరగతి), జి. మహేష్ (8వ తరగతి), రబ్బీ, మరియు అండర్-17 విభాగంలో ధనుష్ ఉత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా జట్లకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జట్లకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, పాఠశాల యాజమాన్య కమిటీ (ాపీజ) సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించి, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశేష ప్రతిభ కనబరచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం అమలు చేయాలి -- సాకే నరేష్




**అంకుశం న్యూస్అనంతపురము, సెప్టెంబర్ 30:**న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, వేధింపులు మరియు ఇతర భద్రతా సమస్యలను అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేకమైన సమగ్ర చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం తీసుకురావాలని బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాకే నరేష్ డిమాండ్ చేశారు. బీసీ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, న్యాయ వ్యవస్థలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు న్యాయం అందించేందుకు న్యాయవాదులు కోర్టుల్లో నిరంతరం సేవలందిస్తున్నారని, బాధితులు, నిందితులు, వివిధ వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణ కోసం చట్టపరంగా వాదించడం వారి వృత్తిపరమైన బాధ్యత అని పేర్కొన్నారు. అయితే, తమ వృత్తి నిర్వహణలో భాగంగా కొంతమంది న్యాయవాదులు వ్యక్తిగత బెదిరింపులు, దాడులు, వేధింపులు మరియు తీవ్ర వృత్తిపరమైన ఒత్తిళ్లను ఎదుర్కొంటున్నారని సాకే నరేష్ అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో న్యాయవాదులకు సమగ్ర చట్టపరమైన రక్షణ కల్పించడం అత్యవసరమని పేర్కొన్నారు. "న్యాయవాదులకు రక్షణ కల్పించడం అంటే కేవలం ఒక వృత్తికి రక్షణ కల్పించడం కాదు. న్యాయం కోసం కోర్టును ఆశ్రయించే ప్రతి పౌరుడి న్యాయ హక్కులను బలోపేతం చేయడం కూడా" అని సాకే నరేష్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల సంఘాలతో సంప్రదింపులు జరిపి, న్యాయవాదుల భద్రతకు సంబంధించిన సమగ్ర చట్టాన్ని రూపొందించి తక్షణం అమలు చేయాలని ఆయన కోరారు. ఇటీవల విజయవాడలో న్యాయవాదిపై జరిగిన దాడిని బీసీ న్యాయవాదుల సంఘం తీవ్రంగా ఖండిస్తోందని సాకే నరేష్ తెలిపారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి, మల్లేష్, నాగభూషణ, మంజునాథ్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుందర పట్టణంగా హిందూపురాన్ని తీర్చిదిద్దాలిలి

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**'స్వచ్ఛత హి సేవ - 2026' కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి, పారిశుద్ధ్య, వైద్య సేవా కార్యక్రమాలు ప్రారంభం**



**అంకుశం ప్రతినిధిహిందూపురం, సెప్టెంబర్ 30:** పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం హిందూపురం మున్సిపల్ కార్యాలయ అవరణంలో 'స్వచ్ఛత హి సేవ - 2026' కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే వ్యర్థ పదార్థాల పునర్వినియోగంపై ఏర్పాటు చేసిన 'వేస్ట్ టు వెల్త్' ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ ప్రారంభించి తిలకించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలించి, వారితో ముచ్చటించి అభినందించారు. విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు వేస్ట్ టు క్రాఫ్ట్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేసి అభినందించారు. 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమంలో భాగంగా నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీ×మీా ప్రైవేట్ ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. కార్మికులతో కలిసి మాట్లాడి వారి క్షేమ సమాచారాలను, పారిశుద్ధ్య నిర్వహణలో వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో దాదాపు 600 మంది పారిశుద్ధ్య కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందారు. హిందూపురం పట్టణంలో ప్రతి రోజూ ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించే ప్రక్రియను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన 6 ఇ-ఆటోలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పర్యావరణహిత బ్యాటరీ వాహనాల ద్వారా చెత్త సేకరణ వేగవంతమవ్వడమే కాకుండా కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య సిబ్బంది పాత్ర ప్రశంసనీయమని, స్థానిక ప్రజలు కూడా వీరికి సహకరించి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, హిందూపురం తహశీల్దార్ వెంకటేశు,మెప్మా పిడి నాగరాజు, పురపాలక సంఘం అధికారులు, వీ×మీా ఆసుపత్రి వైద్య బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

## జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్

**అంకుశం న్యూస్,పుట్టపర్తి, సెప్టెంబర్:30:** బుధవారం కాంగ్రెస్ పార్టీ సిడబ్ల్యూసి సభ్యులు,మాజీ మంత్రి రఘువీరా రెడ్డి పిలుపుమేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పుట్టపర్తిలో సమావేశమై ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి చేసిన వెంటనే అరెస్టు చేయాలని అంటూ నినాదాలు చేస్తూ ఆర్డిఓ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లారు. అందులో భాగంగా జ్ఞానేష్ కుమార్ తో ఎన్నికల అక్రమాలను చేయించిన ప్రధానమంత్రి మోదీ,హోంశాఖ మంత్రి అమీషా రాజీనామా ఇవ్వాలని పిలుపు ఇవ్వడం జరిగింది. పుట్టపర్తిలో ధర్నాలో భాగంగా ఆర్డిఓ కార్యాలయం వద్ద జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధాకర్,కోటా సత్యం,కేటి శ్రీధర్,శ్రీహరి ప్రసాద్,యువజన జిల్లా అధ్యక్షులు కె.ఖుదా బక్షు,అశ్రఫ్,ఉపాధ్యక్షులు షేక్ ఇర్ఫాన్ మసూద్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# "ఎంపీఆర్ నీటిపై రైతులకు అన్యాయం చేయొద్దు"

## డా సాకే శైలజనాథ్.





**గార్లదిన్నె అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** హెచ్.ఎల్.సి కాలువలకు నీళ్లు వదలాలని జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా రైతులందరూ పార్టీ నాయకులు, వామపక్ష నేతలు, రైతు ప్రతినిధులతో కలిసి ఎంపీఆర్ రిజర్వాయర్, కాలువలు, ఆయకట్టు ప్రాంతాల పరిస్థితిని పరిశీలించారు. వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ... అన్నదాతలైన రైతు సోదర సోదరీమణులందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు. ఈరోజు మనం ఇక్కడ అన్నదాత ఆక్రందన వినిపించడానికి వచ్చాము. మన రైతుల భవిష్యత్తు కోసం, మనపొలాలకు నీటి కోసం, మన గ్రామాల ప్రజల తాగునీటి భద్రత కోసం ఎం పి ఆర్ డ్యామ్ దగ్గరికి వచ్చాం మన్నారు పార్టీలకు అతీతంగా రైతులందరూ ఒక్కటిగా రావడం చాలా ముఖ్యమైన విషయం అన్నారు.ఎందుకంటే నీరు ఏ పార్టీకి చెందినది కాదు. నీరు రైతు హక్కు. నీరు ప్రజల జీవనాధారం. మన ప్రాంతంలో రైతులు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు సరిగా లేక పంటలు ఎండిపోతున్నాయి. బోర్లు అడుగంటుతున్నాయి. తోటలకు నీరు పెట్టుకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎం.పి.ఆర్ డ్యామ్‌లో అందుబాటులో ఉన్న నీటిని కాలువలకు విడుదల చేయకుండా ఆలస్యం చేయడం వల్ల రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారుతోంది. రైతు పంట వేసేది ప్రభుత్వాన్ని అడిగి కాదు. అప్పు చేసి విత్తనం కొనుగోలు చేస్తాడు. ఎరువులు కొనుగోలు చేస్తాడు. కూలీలకు డబ్బులు చెల్లిస్తాడు. కుటుంబాన్ని పణంగా పెట్టి వ్యవసాయం చేస్తాడు. చివరికి పంట చేతికొచ్చే సమయంలో నీరు లేకపోతే మొత్తం పెట్టుబడి నష్టపోతుంది. అందుకే ప్రభుత్వం రైతుల పరిస్థితిని అర్థం చేసుకుని ఎం.పి.ఆర్ డ్యామ్ నుంచి తక్షణమే కాలువలకు నీటిని విడుదల చేయాలి. ఇది రైతుల న్యాయమైన డిమాండ్. ముఖ్యంగా ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలంటే నీటి వనరులపై ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. డ్యామ్‌లు కాలువలు, చెరువులు, సాగునీటి ప్రాజెక్టులను సమన్వయం చేసి రైతులకు నీరు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలి.

రైతు బతికితేనే గ్రామం బతుకుతుంది. గ్రామం బతికితేనే రాష్ట్రం బతుకుతుంది. అందుకే రైతు నీటి సమస్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో చూడాలి. సకాలంలో కాలువలకు నీళ్లు వదలకపోతే వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున రైతుల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మన శ్రీరాంరెడ్డి, ఎస్టీ సెల్ శ్రీనివాస్ నాయక్ మండలాల పార్టీ అధ్యక్షులు ఎల్లారెడ్డి పరంధామ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, గువ్వల శ్రీకాంత్ రెడ్డి, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, వీరాంజనేయులు, మంజునాథ్ యాదవ్, హరికృష్ణ, పద్మావతి, నాగరత్నమ్మ, పార్వతి, బచ్చులన్న, జేసీ నారాయణ, కొండ్రెడ్డి భాస్కర్ రెడ్డి, పుల్లా రెడ్డి, శివశంకర్ రెడ్డి, పట్నం పనింద్ర, భాస్కర్ రెడ్డి, నాగ లింగారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎల్లుట్ల శేఖర్, నరసింహారెడ్డి, భీమేష్, చింతలపల్లి రామకృష్ణారెడ్డి, దస్తగిరి, ఓబిరెడ్డి, సుంకిరెడ్డి,శ్రీనాథ్ రెడ్డి, గోపాల్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ,షారోన్ కుమార్,వామపక్షాల నేతలు, రైతులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం

**సమాజ సంక్షేమంలో కీలక సేవలు..**

**అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు హరీష్ బాబు సత్కారం**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 30** చిన్నారులు, తల్లులు, కుటుంబాల ఆరోగ్యం-- పోషణలో కీలక పాత్ర -- హరీష్ బా ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న కృషి ఎంతో విలువైనదని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సేవా సిబ్బందిని అభినందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని హరీష్ బాబు అన్నారు. వారి సేవలకు గుర్తింపుగా అంగన్‌వాడీ ఉత్సవం నిర్వహించి సన్మానించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహిళలు, చిన్నారులు, కుటుంబాల ఆరోగ్యం మరియు పోషణ విషయంలో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచనల మేరకు ధర్మవరం నియోజకవర్గంలో ప్రజా సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు నిరంతరం ప్రాధాన్యత ఇస్తున్నామని హరీష్ బాబు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమంతో పాటు సమాజంలోని వివిధ వర్గాల సేవలను గుర్తించి ప్రోత్సహించే కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం అక్కడికి వచ్చిన బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి పోషణ్ సామాగ్రి అందించారు. ఈ కార్యక్రమంలో సాకే ఓబిలేసు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు జగ్గా నాగరత్నమ్మ, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు పోరాళ్ల మహాలక్ష్మి, బిజెపి నాయకులు నాగులయ్య, మారుతీ, కుమారి .. అంగన్వాడీ టీచర్లు రత్నమ్మ, సుభద్ర, లలితమ్మ, అంగన్వాడి ఆయాలు గంగమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు

## వైకాపా నాయకుడిపై టిడిపి నాయకులు దాడి



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి వరకూటి కాటమయ్యపైన కుటుంబంపై టీడీపీ గుండాలు దాడి చేశారు. స్కూల్ కమిటీ ఎన్నికల్లో పోటీ చేసినందుకే దాడి చేశారంటూ వరకూటి కాటమయ్యా ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుడు జొన్న రామయ్య, ఆయన అనుచరులు మూకుమ్మడిగా విచక్షణారహితంగా దాడి చేశారన్నారు. దాడిలో గాయపడిన వరకూటి కాటమయ్య, కుటుంబాన్ని 108 అంబులెన్స్‌లో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న వైకాపా నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి శైలజనాథ్ కాటమయ్యను పరామర్శించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులపై దాడి చేయడం టిడిపికి తగదన్నారు. వచ్చేది మా కాలం మా ప్రభుత్వం ఆ కార్యకర్తలపై దాడి చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదన్నారు.

## ఎమ్మెల్యే పై ఘాటువ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్:** అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డికి పొరపాటున ఆసుపత్రిలో మోకాళ్లకు బదులుగా మెదడుకు ఆపరేషన్ చేశారేమోనని, దానివల్లనే ఉన్న జ్ఞాపకశక్తి పోయిందంటూ అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. నిన్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్పందిస్తూ.. దొంతమూరులోని మెట్ట భూముల పర్మిషన్ల వ్యవహారంలో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, తనపై బురద చల్లడానికి రామకృష్ణారెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, నిన్న ఆయన విడుదల చేసిన వీడియోలను చూస్తే ఆ విషయమే అర్థమవుతోందని పేర్కొన్నారు. ఆ వ్యక్తి దగ్గర నుండి గతంలో రామకృష్ణారెడ్డి 18 లక్షల రూపాయలు లంచం తీసుకుని ఎన్‌ఓసీ ఇచ్చారనే ఆరోపణపై సూటిగా ప్రశ్నిస్తే స్పందించకుండా టాపిక్ డైవర్షన్ చేస్తున్నారని విమర్శించారు. సంబంధిత వ్యక్తి గతంలోనే ప్రమాణం చేయడానికి సిద్ధపడి నీకు సవాల్ విసిరి ఆరేడేళ్లు గడిచినా ఎమ్మెల్యే నుంచి ఎలాంటి సమాధానం లేదని, ఇప్పుడు అదే వ్యక్తికి కూటమి కండువా కప్పి మీడియా ముందుకు తెచ్చి మాట్లాడించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని వ్యాఖ్యానించారు. గతంలో సదరు వ్యక్తిని పేదవాడని చూడకుండా ఆయనకు వచ్చే రేషన్ కార్డుతో సహా ప్రభుత్వ సంక్షేమ ఫలాలను రద్దు చేయాలని ప్రయత్నించిన రామకృష్ణారెడ్డి, ఇప్పుడు తన వైపు చేరగానే సానుభూతి నటిస్తున్నారని దుయ్యబట్టారు. నిజంగా తమ ఆరోపణల్లో పస లేకపోతే నువ్వు ఎందుకు అంతగా స్పందిస్తున్నావని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. రామకృష్ణారెడ్డి అవినీతి చరిత్ర పుంకానుపుంకాలుగా ఉందని, వాటికి సంబంధించిన ఆధారాలను సీరియల్ తరహాలో ఒకటి తర్వాత ఒకటి వరుసగా బయటపెడతామని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లాకు చెందిన ఒక మంత్రి నా గురించి ఏదో అన్నారని రామకృష్ణారెడ్డి ఏవేవో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, అసలు ఎమ్మెల్యే వైఖరి చూస్తుంటే మతి భ్రమించినట్లుగా అనుమానం కలుగుతోందని ఎద్దేవా చేశారు. ఇటీవలే ఆయన మోకాళ్లకు ఆపరేషన్ చేయించుకున్నారని, అయితే పొరపాటున ఆసుపత్రిలో మోకాళ్లకు బదులుగా మెదడుకు ఆపరేషన్ చేశారేమోనని, దానివల్లనే ఉన్న జ్ఞాపకశక్తి కూడా పోయి గతంలో తాను చేసిన పనులను మర్చిపోతూ ఇలా దిగజారి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తన మెదడు నిండా అబద్ధాల పుట్ట నింపుకున్న రామకృష్ణారెడ్డి నకిలీ సానుభూతి వేషాలను, పిల్లమొగ్గలను నియోజకవర్గ ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారని స్పష్టం చేశారు.

## రబీ విత్తనాలు 100 శాతం సబ్సిడీపై ఇవ్వాలి



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 30 :** వర్షాభావ పరిస్థితులతో ఖరీఫ్ సీజన్‌లో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఏపీ రైతు సంఘం ఉరవకొండ నియోజకవర్గ కార్యదర్శి( సిపిఐ ) ఎస్.బసవరాజు తెలిపారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కంది, వేరుశనగ తదితర పంటలు సుమారు 50 శాతం భూముల్లో మాత్రమే సాగయ్యాయని, వర్షాలు లేక మరో 50 శాతం భూములు సాగుకు నోచుకోలేదని పేర్కొన్నారు. ఇటీవల ఉరవకొండ ప్రాంతంలో వర్షాలు కురిసిన నేపథ్యంలో రైతులు రబీ సాగుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. రబీ పంటల సాగుకు అవసరమైన తెల్లకుసుమ, పప్పుశెనగ, ఉలవలు, అలసందలు, పెసలు తదితర విత్తనాలను ప్రభుత్వం 100 శాతం సబ్సిడీపై ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. వర్షాభావంతో పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. రబీ సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులను ముందుగానే అందుబాటులో ఉంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అప్పుల భారంతో ఉన్న రైతులకు ప్రత్యేక ఆర్థిక సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవాలని బసవరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ,రేపు విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు

**సిఐ టియు రాష్ట్ర అధ్యక్షులు ఓబులు**

**అనంతపురం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** రేపు ఉదయం విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులు సత్యసాయి జిల్లా నందు ,సత్య సాయి వాటర్ సప్లై కార్మికులకు నిర్వహిస్తున్నట్లు సి ఐటి యు రాష్ట్ర అధ్యక్షులు ఓ బు లు ప్రకటనలో తెలిపారు.ఉదయం కార్మిక కర్షక భవన్ పుట్టపర్తి లో 10 గంటలకు క్లాసులు ప్రారంభమవుతాయన్నారు. ,క్లాసులు కామ్రేడ్ మధు ప్రథమ క్లాసు సి ఐ టి యు విశిష్టత గురించి ఓ బు లు సి ఐ టి యు నిర్మాణం కామ్రేడ్ జి ఎల్ నరసింహులు వివరి స్తారన్నారు. సత్య సాయి వాటర్ సప్లై కార్మికులు హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## సత్యం ఫౌండేషన్ ద్వారా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటి కొరకు ఆర్ఓ ప్లాంట్ ప్రారంభించిన మంత్రి సుభాష్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 30:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురం రూరల్ మండలం కాపవరం గ్రామంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ రూ.3 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్ఓ (=ా) తాగునీటి ప్లాంట్‌ను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ లతో కలిసి ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన తాగునీరు అందించడం ఎంతో అవసరమని, ఆ అవసరాన్ని గుర్తించి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ కాపవరం గ్రామంలో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ ప్లాంట్ ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రావడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు నివారించబడతాయని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. ఉపాధి కల్పన కోసం జాబ్ మేళాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం, వైద్య సేవలు, డయాలసిస్ యూనిట్ ఏర్పాటు, ఫిజియోథెరపీ పరికరాల పంపిణీ, అత్యవసర వైద్య సహాయం, వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటి సదుపాయాల కల్పన వంటి అనేక ప్రజోపయోగ కార్యక్రమాల ద్వారా ఫౌండేషన్ వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తోందన్నారు. సామాజిక బాధ్యతతో, సేవా దృక్పథంతో వాసంశెట్టి సత్యం నాయకత్వంలో ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. ప్రజల అవసరాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చేపడుతున్న ప్రతి కార్యక్రమం సమాజాభివృద్ధికి దోహదపడుతోందన్నారు. కాపవరం గ్రామ ప్రజలు, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రశంసిస్తూ ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంను అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల టిడిపి అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, నియోజకవర్గ మహిళా నాయకురాలు వయిట్ల గజలక్ష్మి, కూటమి పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## జిబిఆర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 30:** జిబిఆర్ డిగ్రీ కళాశాల అనపర్తి ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించి కార్యక్రమంలో ఉపాధ్యాయుల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేసినారు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు సాంకేతిక పరిజ్ఞానం ప్రతినిత్యం మారుతూ ఉంది ఆ మార్పులకు అనుగుణంగా విద్యార్థులు మారిన ఎడల మాత్రమే విద్యార్థి మనుగడ కొనసాగుతుంది అని వక్తలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల డైరెక్టర్లు డివిఆర్ఏ పాపిరెడ్డి, కే హరినాధ రెడ్డి, ఎంవివిరామారెడ్డి (మహేంద్ర), డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎవ్ పి అబ్బాయి రెడ్డి టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## బీడీ కార్మికుల సంక్షేమానికి 25 లక్షల ప్రత్యేక సంక్షేమ నిధి - నిసార్ యాసిన్



అంకుశం న్యూస్,కదిరి సెప్టెంబర్:30: కదిరి పట్టణంలోని స్థానిక షాలిమార్ ఫంక్షన్ హాల్ నందు ఈరోజు బీడీ కార్మికుల సంక్షేమం,ఆరోగ్యం, వారి కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని సిమ్స్ హాస్పిటల్ ఎండి ఎన్.వై.పి.ఎస్ ఎన్ ఫౌండర్ బాదల్ నిసార్ యాసిన్ ఖాన్ 25 లక్షల రూపాయల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.వారి కుటుంబాలలో ఆడబిడ్డ వివాహానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం,వారి కుటుంబాలలో దురదృష్టవశాత్తు కుటుంబ సభ్యులు దూరమైతే వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం,వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఉచిత కంటి ఆపరేషన్లు మరియు ఉచిత వైద్య సహాయం అందిస్తారని,విద్య పరంగా కూడా ధనవంతు సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.వారు బీడీ కార్మికుల యొక్క సమస్యలను తెలుసుకొని తనవంతుగా దేవుడు తనకిచ్చిన దానిలో కొంత భాగాన్ని వారి సంక్షేమం కోసం వెచ్చిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సందర్భంగా పలువురు బీడీ కార్మికులు తమ యొక్క సమస్యలను వారికి తెలియజేశారు.అందులో కొన్నింటిని సత్వర పరిష్కారానికి హామీ ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సేవా కార్యక్రమంలో భారీగా హాజరైన బీడీ కార్మికులు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిమ్స్ హాస్పిటల్ సిబ్బంది, ఎన్ వై పి ఎస్ ఎన్ వాలంటీర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# యువ క్రికెటర్లను గుర్తించి ప్రోత్సహిస్తాం





**భారీగా తరలివచ్చిన యువ క్రికెటర్లు**

**మచ్చా రామలింగారెడ్డి, చైర్మన్, ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ**

**గుంతకల్‌లో ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ: 151 మంది**





**అంకుశం న్యూస్ గుంతకల్, సెప్టెంబర్ 30** – అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలో జరిగిన ఆర్డిటి రూరల్ క్రికెట్ హంట్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువ క్రికెటర్లు తరలివచ్చారు గుంతకల్ పట్టణంలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న సెలక్షన్లు కావడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా యువ క్రికెటర్లు తరలిరావడంతో సీనియర్ క్రికెటర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారుఉమ్మడి అనంతపురం జిల్లా లో ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లను గుర్తించడమే లక్ష్యంగా ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ లక్ష్యమని జిల్లాలో ఎంతోమంది ప్రతిభ ఉన్న యువ క్రికెటర్లు ఉన్నారని వారిని గుర్తించి ప్రోత్సహిస్తామనివారికి జాతీయస్థాయిలో ఉత్తమ క్రికెట్ శిక్షణను అందించి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి క్రికెటర్లు చేయాలన్న లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటకల్ పట్టణంలోని రైల్వే మైదానం నందు రూరల్ క్రికెట్ టాలెంట్ కార్యక్రమం బుధవారం ఉదయం జరిగింది గుంతకల్ మొదటి నుంచీ అభివృద్ధి చెందుతున్న క్రికెట్ కేంద్రం అని ఆర్‌డిటి క్రికెట్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి అన్నారు.

బుధవారం గుంతకల్ రైల్వే గ్రౌండ్‌లో అండర్-15 మరియు అండర్-18 వయసుల వారికి ఆర్‌డిటి గ్రామీణ క్రికెట్ ప్రతిభాన్వేషణ నిర్వహించగా, మొత్తం 151 మంది క్రీడాకారులు నమోదు చేసుకుని ఎంపికకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ, చిన్న వయసులోనే ప్రతిభను గుర్తించి, ఆర్‌డిటి అనంతపురంలోని ప్రత్యేక శిక్షకులచే వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇప్పటివరకు మేము రెండు జిల్లాల్లో 10 కేంద్రాలకు చేరుకున్నాము, ఇంతమంది యువ క్రీడాకారులు ఎంపికకు హాజరవడం చూసి మేము చాలా ఉత్సాహంగా, సంతోషంగా ఉన్నాము. ముఖ్యంగా గుంతకల్‌లో ఆట అభివృద్ధికి మాకు సహాయం చేస్తున్న గుంతకల్ రైల్వే విభాగానికి మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గుంతకల్‌లో గులాం, శశావళి, దాదా ఖలందర్, కామిల్, షోయబ్, సలీం మాలిక్ వంటి ఎంతో మంది ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని యువ ఆటగాళ్లను అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. ఆటగాళ్లు ఉప కేంద్రాలకు వచ్చి క్రమం తప్పకుండా సాధన చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి కోఆర్డినేటర్ కె. ప్రవీణ్, సీనియర్ ఆటగాడు దాదా ఖలందర్, సెలెక్టర్లు అహ్మద్ రఫీ, నరేంద్ర, విజయ్, ప్రశాంత్ రెడ్డి, ఏసీఏ కోచ్ షోయబ్, ఆర్‌డిటి కోచ్ ఇనాయతుల్లా తదితరులు పాల్గొని ప్రతిభాన్వేషణను ప్రారంభించారు.

## శానిటేషన్ వర్కర్ల ఆరోగ్యం కాపాడడం మనందరి బాధ్యత

**శ్రీ సత్య సాయి జిల్లా డీపీఓ సమత**



**అంకుశం న్యూస్,నల్లమాడ,సెప్టెంబర్:30:** స్వచ్ఛత హి సేవ -2026 కార్యక్రమం లో భాగంగా బుధవారం నల్లమాడ మండలంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో రెడ్డిపల్లి పి హెచ్ సి డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డిపిఓ సమత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా సమత మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండడంలో క్లాప్ మిత్రాల పాత్ర అమోఘమైనదని వాళ్లు సమాజానికి చేసే సేవ వెలకట్టలేనిదని అందుకనే వారి యొక్క ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం గుర్తించి బుధవారం కేవలం వారి యొక్క ఆరోగ్యం శ్రేయస్సు వివిధ రకాల సంక్షేమ పథకాలు పైన పూర్తిగా ఈ కార్యక్రమం ప్రభుత్వం నిర్వహించడం జరుగుతున్నది.క్లాప్ మిత్రాలు కూడా ఈ చెత్త సేకరణ చేసే సమయంలో చేతులకు కచ్చితంగా గ్లవ్స్ వేసుకోవాలని మాస్కు ధరించాలని ఇంకా తగు జాగ్రత్తలు తీసుకొని వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు.వైద్య సిబ్బందితో మాట్లాడుతూ క్లాప్ మిత్రులకు బిపి,షుగర్ ఇవే కాకుండా ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నటువంటి అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే తగిన మందులు ఇచ్చి లేదా అవసరమైతే పై ఆసుపత్రులకు రిఫరల్ చేసి వారి యొక్క ఆరోగ్య విషయంలో సహాయపడాలని వారిని కోరారు.ఈ కార్యక్రమంలో క్లాప్ మిత్రాలు తమ సమస్యలను డిపిఓ కి విన్నవించుకోగా వారు సానుకూలంగా స్పందించి పంచాయతీ సిబ్బందికి తగినటువంటి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అంతేకాకుండా వారి యొక్క కుటుంబ సంక్షేమం కోసం భీమా సౌకర్యం కల్పించాలని అందులో భాగంగా ప్రభుత్వం నుండి 500 రూపాయలు వారికి ప్రీమియం చెల్లించబడుతుందని వారు తెలియజేశారు.నల్లమాడ ఎంపీడీవో అంజనప్ప మాట్లాడుతూ క్లాప్ మిత్రాలు వారి యొక్క ఆరోగ్యం జీతభత్యాలు వంటి విషయాల పైన మేడమ్ తీసుకునే చొరవ అభినందనీయమని ఈ విషయంలో నల్లమాడ మండలం తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.క్లాప్ మిత్రాలు ఆరోగ్యం మరియు పోషకాహార విషయాలలో అవగాహన కలిగి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన హాస్పిటల్ డైరెక్టర్ నాగభూషణం నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్క క్లాప్ మిత్రులు కూడా విధిగా నీరు ఎక్కువగా తీసుకోవాలని పోషకాహార విలువలు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా తమ యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు కూడా శ్రద్ధ వహించాలని తెలియజేశారు.అనంతరం శానిటేషన్ వర్కర్లు పంచాయతీ హెల్త్ సిబ్బంది తో టగ్ ఆఫ్ వార్,మ్యూజికల్ చైర్ లాంటి ఆటలను నిర్వహించడంతో శానిటేషన్ వర్కర్లు, వైద్య మరియు పంచాయతీ సిబ్బంది అందరూ కూడా చాలా ఉత్సాహంగా ఆనందంగా ఆహ్లాదకరంగా పాల్గొన్నారు.ఈ ఆటల్లో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ మరియు తృతీయ బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సత్యసాయి జిల్లా డిపిఓ సమతా,సిడిపిఓ, ఎంపీడీవో అంజనప్ప,సిహెచ్ఓ, డాక్టర్ దీప్తి,డిప్యూటీ ఎంపీడీవో మునాఫ్,ఏ పి ఎం గోపాల్,అగ్రికల్చర్ ఏ ఓ,స్వచ్ఛ భారత్ ఎం ఆర్ సి గంగాధర్, పంచాయతీ డెవలప్మెంట్ అధికారులు, జడ్పీహెచ్ఎస్ స్కూల్ పీడీ మధు,వివిధ గ్రామాల నుంచి క్లాప్ మిత్రాలు,వైద్య మరియు ఆరోగ్య సిబ్బంది,హాస్పిటల్ డైరెక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు,పంచాయితీ సిబ్బంది అలంక నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కల వారికి వై ఎస్ ఆర్ ఐడి కార్డులు పంపిణీ..

**ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి**



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 30** ధర్మవరం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతిభ కల వారికి వై ఎస్ ఆర్ సీపీ ఐడి కార్డులు అందించి ప్రోత్సాహం అందిస్తూ నూతన ఉత్సాహం కలిగిస్తున్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట రామిరెడ్డి ఆధ్వర్యంలో ఈ ఐడి కార్డులు అందజేయడం విశేషం. కాగా పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు నూతన ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీ నివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ కార్మికుల ఆరోగ్య రక్షణే ధ్యేయం:

**ఎంపీడీఓ విజయలక్ష్మి, వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ**



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** సమాజ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే శానిటేషన్ కార్మికుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎంపీడీవో బి విజయలక్ష్మి డాక్టర్ శివకృష్ణ తెలిపారు. 'స్వచ్ఛతా హి సేవా' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంతో పాటు మండల పరిధిలోని అన్ని 'ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్' (వైద్య ఆరోగ్య కేంద్రాల)లలో శానిటేషన్ వర్కర్లకు ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించారు. క్యాంప్‌కు విచ్చేసిన శానిటేషన్ సిబ్బందికి బీపీ, షుగర్, హీమోగ్లోబిన్ వంటి ఉచిత రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు.

?ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతతో పాటు శానిటేషన్ కార్మికులు తమ వ్యక్తిగత పరిశుభ్రత మరియు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. నిత్యం చెత్తాచెదారంతో పనిచేసే కార్మికులు ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరంలో సిహెచ్‌ఓ శివప్రసాద్, సూపర్‌వైజర్లు నరసింహ, లక్ష్మీనరసమ్మ, పంచాయతీ కార్యదర్శులు ప్రసాద్ గౌడ్, శమంతకమణి, ఎంఎల్హెచ్పి లక్ష్మి, ఏఎన్ఎంలు ఝాన్సీ, రామాంజనమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం వైఎస్సార్‌సీపీ నాయకులు

**మాజీ ఎమ్మెల్యే విశ్వ ఆదేశాలతో వైసిపి ఐడి కార్డులు పంపిణీ**

**ముత్తులూరి అశోక్ కుమార్,కరణం భీమరెడ్డి,భరత్ రెడ్డి,కురుబ.రమేష్.**



**అంకుశం న్యూస్ విడపనకల్ సెప్టెంబర్ 30 :** విడపనకల్ మండల కేంద్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డులను బుధవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం,ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు ఐడీ కార్డుల పంపిణీ ఉపయోగపడుతుందని తెలిపారు.ప్రతి కార్యకర్త పార్టీకి వెన్నెముకగా నిలిచి,ప్రజాసమస్యలపై నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేస్తూ,కార్యకర్తలందరినీ ఏకతాటిపైకి తీసుకెళ్లేందుకు సమన్వయంతో ముందుకు సాగుతామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం లో అంతర్గత రహదారులు సస్యశ్యామలం: బైరెడ్డి, దారపనేని



**కనిగిరి సెప్టెంబర్ 30 అంకుశం న్యూస్** కనిగిరి శాసనసభ్యులు, అభివృద్ధి ప్రధాత, నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహాయ సహకారాలతో పామూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి వయా తూర్పు కోడిగుడ్లపాడు నుండి జంగాలపల్లి వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసినారు. ఈ సందర్భంగా బైరెడ్డి దారపనేని మాట్లాడుతూ నియోజకవర్గంలో రహదారులను సస్యశ్యామలం చేస్తున్న ఘనత మన ప్రియతమ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు.బుధవారం పామూరు మండలం భూమిరెడ్డిపల్లి లో అంతర్గత రోడ్డు నిర్మాణానికి రెండు కోట్లు నిధులు మంజూరు చేయగా శంకుస్థాపన బైరెడ్డి, దారపనేని భూమిపూజ చేశారు . అదేవిధంగా ఇనిమెర్ల పాత ఊరు నుండి నుచ్చు పొద వరకు కోటి 90 లక్షల రూపాయలతో రోడ్డు నిర్మాణానికి బైరెడ్డి, దారపనేని భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమంలో రాజ గారు,ఐజు ప్రకాష్ రెడ్డి గారు,రాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు బైరెడ్డి జయరామిరెడ్డి, దారపనేని చంద్రశేఖర్, దారపనేని రాజేంద్రప్రసాద్, తిరివీధి జనార్దన్ రావు,మిరియం సుబ్బరాయుడు, కాంట్రాక్టర్ గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు

**అధ్యాపకుడిగా మరిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**

**అవమానాలను అవకాశాలుగా మలుచుకుంటే విజయాన్ని అందుకోవచ్చు...**

**గ్రామీణ విద్యార్థుల్లోనూ అపారమైన ప్రతిభ దాగి ఉంది**

**ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



**అంకుశం న్యూస్ ఉరవకొండ సెప్టెంబర్ 30 :** ఉరవకొండ పర్యటనలో భాగంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్లి మంత్రి పయ్యావుల కేశవ్... కొంతసేపు అధ్యాపకుడిగా మారి విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవితానికి ఉపయోగపడే విలువైన విషయాలను బోధించారు.విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని...వాటిని సాధించాలన్న కసి, పట్టుదల, కృషి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు. జీవితంలో ఎదురయ్యే అవమానాలు అపజయాలతో కుంగిపోకుండా... వాటినే విజయానికి మెట్లుగా మార్చుకోవాలని విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు. తాను కూడా పాఠశాల స్థాయిలో ఒక సందర్భంలో అవమానాన్ని ఎదుర్కొన్నానని... అయితే ఆ సంఘటనను సవాలుగా తీసుకుని కేవలం మూడు నెలల్లోనే తన సత్తా చాటుకున్నానని మంత్రి పయ్యావుల కేశవ్ విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు."మనల్ని ఎవరైనా తక్కువగా అంచనా వేసినప్పుడు నిరుత్సాహపడకూడదు.అదే మనలోని ప్రతిభను నిరూపించుకునే అవకాశంగా భావించాలి" అంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు సైతం ప్రతిభలో ఎవరికీ తీసిపోరని... సరైన లక్ష్యం, కష్టపడే తత్వం ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలనుఅధిరోహించవచ్చని మంత్రి తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి పయ్యావుల కేశవ్ స్వయంగా తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మమేకమై...పాఠ్యాంశాలతో పాటు జీవిత పాఠాలను బోధించడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది.విజయం అనేది అదృష్టంతో వచ్చేది కాదు... లక్ష్యం, కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో సాధించేది...అనే సందేశాన్ని విద్యార్థులకు అందిస్తూ మంత్రి పయ్యావుల కేశవ్ చేసిన ఈ ప్రేరణాత్మక బోధన ప్రత్యేకంగా నిలిచింది.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 30** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛ హే సేవ కార్యక్రమం లో భాగంగా బుక్కరాయ సముద్రం పి హెచ్ సి నందు పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షల నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీ సాల్మన్ డిప్యూటీ ఎంపీడీఓ శ్రీ సదా శివ , వైద్యాధికారి డా.తహరున్నిసా డాక్టర్ షర్మిల , పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీ టి.పెద్ద శ్రీనివాసులు శ్రీ మోహన్ రావు ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు ఏఎన్ఎం ఆదినారయణమ్మ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.